మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :263 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 21-02-2025 పేజీలు :4 వెల : 2రూ

## కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 20: నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల వేళ.. ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ప్రసంగంపై నాటి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, హైదరాబాద్‌లోని బేగం బజార్, తిరుమలగిరి, పెద్దవూర, కమలపూర్‌తోపాటు నల్గొండలో మొత్తం తొమ్మిది కేసులు రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి. ఈ కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. అలాగే బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందంటూ.. గత ఎన్నికల్లో వీడియో సైతం విడుదల చేసిన వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు అయింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు. సీఎం కోర్టుకు వస్తుండడంతో.. నాంపల్లిలో కోర్టు వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఇక ఈ కేసు తదుపరి విచారణ మార్చి 23వ తేదీకి వాయిదా వేశారు. అయితే టీపీసీసీ చీఫ్ తిరుపతి వర్మ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో ఈ కేసులను నమోదు చేశారని కోర్టుకు వివరించారు.

## భారీగా డ్రగ్స్ పట్టివేత..

### దాని విలువ ఎంతో తెలిస్తే మతిపోవడం ఖాయం



హైదరాబాద్: హైదరాబాద్‌లో , సైబరాబాద్ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్‌ను అరెస్ట్ చేశారు. బెంగళూర్‌కు చెందిన శతాబ్ది మన్నాను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీ అయ్యాడు. ఇవాళ(గురువారం) మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. నిన్న (బుధవారం) సైబరాబాద్ మియాపూర్ పోలీసుల దాడులు జరిపారని చెప్పారు. బెంగళూర్ నుంచి వచ్చిన మహిళ శతాబ్ది మన్న (24) వద్ద 60 గ్రాముల డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికాకు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నారని అన్నారు. బెంగుళూరులో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన శతాబ్ది మన్నా పట్టుబడ్డారని చెప్పారు. అక్కడే ఆఫ్రికాకు చెందిన విద్యార్థి వారెన్ కొకరంగోతో పరిచయం ఏర్పడిందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో నిందితురాలు డ్రగ్స్ సరఫరా చేస్తుందని వెల్లడించారు. బెంగుళూరు నుంచి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. డ్రగ్ డెలివరీ చేసేందుకు హైదరాబాద్ నగరంలోని మియాపూర్‌కు వచ్చినట్లు గుర్తించామని చెప్పారు. నిందితురాలు వద్ద రూ.6 లక్షల విలువ చేసే 60 గ్రాముల డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. డ్రగ్ పెడ్లర్స్‌పై గట్టి నిఘా పెట్టామని మాదాపూర్ డీసీపీ వినీత్ హెచ్చరించారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కృషి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డిఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటాలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.



## వచ్చి రాగానే కొత్త ప్రభుత్వంపై ఆప్ ఒత్తిడి..



దేశ రాజధాని ఢిల్లీలో ఈరోజు బీజేపీ కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సీఎంతోపాటు మరో ఆరుగురు మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలో వచ్చి రాగానే కొత్త ప్రభుత్వంపై ఆప్ ఒత్తిడి తెచ్చింది. ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన హామీని బీజేపీ ఇప్పుడు నెరవేర్చాలని ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి (%ూఅంష్టు%) అన్నారు. గురువారం మొదటి మంత్రివర్గ సమావేశంలో ఢిల్లీ మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే పథకాన్ని ఆమోదించాలని కోరారు. అంతేకాదు మార్చి 8 నాటికి బీజేపీ ప్రభుత్వం తమ ఖాతాల్లోకి రూ. 2500 జమ చేస్తుందని ఢిల్లీ మహిళలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రధానమంత్రితో సహా అందరు బీజేపీ నేతలు తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మొదటి మంత్రివర్గంలో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే పథకాన్ని ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీలో మహిళలందరూ తమ ఫోన్‌లను తమ బ్యాంకు ఖాతాలకు లింక్ చేసుకోవాలని, తద్వారా మార్చి 8న వారి ఖాతాలో రూ. 2500 జమ అయ్యిందని మెసేజ్ వస్తుందని ప్రధానమంత్రి ఓ ర్యాలీలో చెప్పారని అతిషి గుర్తు చేశారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిందని, రేఖ గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారని అతిషి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఢిల్లీ ప్రభుత్వ మొదటి మంత్రివర్గ సమావేశం ఈరోజు రాత్రి

2లో

## రాజలింగమూర్తి హత్యపై మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్, ఫిబ్రవరి 20: సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. రాజలింగముర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగముర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారన్నారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోంది. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోండి. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారు. సామాజిక కార్యకర్త రాజలింగముర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. పదిమంది చిల్లరగాళ్లను రోడ్లపైకి వదిలారంటూ మండిపడ్డారు.

## పోస్ట్ కొత్తదైనా..స్టైల్ పాతదే



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: తొలిసారి అసెంబ్లీకి ఎన్నికై.. ఢిల్లీ ముఖ్యమంత్రిగా

## హైడ్రాను మరింత పటిష్టం చేయాలి..



హైదరాబాద్: హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా ను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారంచేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు.

# వచ్చి రాగానే కొత్త ప్రభుత్వంపై ఆప్ ఒత్తిడి..

7 గంటలకు జరుగుతుంది. కాబట్టి నేడు రేఖ గుప్తా, ఢిల్లీ బీజేపీ ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు రూ. 2500 ఇస్తామని బీజేపీ చేసిన వాగ్దానాన్ని క్యాబినెట్ సమావేశంలో ఆమోదించాలన్నారు. ఈ క్రమంలోనే ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి కొత్తగా నియమితులైన ముఖ్యమంత్రి రేఖ గుప్తా, ఆమె మొత్తం మంత్రివర్గాన్ని ప్రమాణ స్వీకారం చేసినందున అభినందించారు. ప్రస్తుతం ఢిల్లీకి నాల్గో మహిళా ముఖ్యమంత్రి వచ్చారని ఆమె అన్నారు. ఇది ఢిల్లీ మహిళలకు సంతోషకరమైన విషయమని, ఒక మహిళా ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా ఢిల్లీ మహిళలకు బీజేపీ ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేరుస్తారని తాను ఆశిస్తున్నట్లు చెప్పారు.

# పోస్ట్ కొత్తదైనా..స్టైల్ పాతదే

బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా నేరుగా రంగంలోకి దిగిపోయారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమం పూర్తికాగానే ఆమె నేరుగా సెక్రటేరియట్‌కు పయనమయ్యారు. సెక్రటేరియట్‌లోని ముఖ్యమంత్రి చాంబర్‌లోకి ఆమె ప్రవేశించి.. బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో కార్యాలయ సిబ్బందితో ఆమె మాట్లాడారు.అనంతరం సాయంత్రం 5.00 గంటలకు యమునా బజార్‌లోని వాసుదేవ్ ఘాట్‌ను ఆమె సందర్శించారు. అనంతరం మళ్లీ ఆమె సెక్రటేరియట్‌కు చేరుకోనున్నారు. ఆ తర్వాత సాయంత్రం 7.00 గంటలకు సీఎం రేఖా గుప్తా అధ్యక్షతన కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఆమె ప్రమాణ స్వీకారం కార్యక్రమంలోనే ఆరుగురు బీజేపీ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. తొలిరోజే ఇలా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేఖా గుప్తా.. అలా సెక్రటేరియట్‌కు వెళ్లి వెళ్లారు. ఆ క్రమంలో ఆమె ముహూర్త బలాన్ని సైతం చూసుకోలేదు. అందరి ముఖ్యమంత్రుల్లాగా కాకుండా.. ఆమె.. సీఎం చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో కార్యాలయ సిబ్బందిని ఆమె స్వయంగా పరిచయం చేసుకున్నారు. ఇక బీజేపీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు కోసం పొరాటం చేస్తామంటూ ఇప్పటికే ఆమ్ ఆద్మీ పార్టీ అగ్రనేతలు ప్రకటించారు.

# ఘట్కేసర్ మున్సిపల్ లో అధ్యక్షులతో కార్యాచరణ సమావేశ



ఘట్కేసర్ ఫిబ్రవరి 20 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్, యాదగిరి యాదవ్ పిలుపుమేరకు ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ అధ్యక్షులతో కార్యాచరణ సమావేశం ఏర్పాటు చేసి గురుకుల సమస్యలను చర్చించగా, అది అందరి సమస్య అని, పార్టీలకు అతీతంగా పోరాడుతామని ఈ సమావేశంలో నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, బిజెపి అధ్యక్షుడు కామెడీ మహిపాల్ రెడ్డి, టిడిపి అధ్యక్షులు వేముల సంజయ్ గౌడ్, సిపిఎం అధ్యక్షులు చింతల యాదయ్య, సిపిఐ అధ్యక్షులు జయచంద్ర, వాళ్ల సభ్యులు వెంకటేష్, బచ్చు నగేష్ పాల్గొన్నారు.

# ప్రేమించిన అమ్మాయికి మోసం చేసి మరో యువతితో పెళ్లి

## ప్రియుడి నాగరాజు ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం

## ప్రియుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన యువతి





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఫిబ్రవరి 20:
గత మూడు సంవత్సరాల నుంచి తనను ప్రేమించి తాను లేకుంటే జీవించలేనని ఎన్నెన్నో మాయమాటలు చెప్పి.. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని... మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో కమ్యూనికేషన్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి ప్రేమించినట్లు చెప్పాడు.నేపథ్యంలో అప్పటి నుండి ఒకరికి ఒకరు చూడకుండా ఉండలేకపోయారు. యువతిని పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చుయితాయి అని చెప్పి తన దగ్గరి నుంచి డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇక్కించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్యపెడుతూ వచ్చాడన్నారు. తీరా ఆ యువకుడు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో ఎదుట మౌన పోరాటం చేస్తోంది. తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులు వేడుకుంటున్నారు.

# పి పి ఈ కిట్లు అందజేసిన వీరారెడ్డి



పోచారం ఫిబ్రవరి 20 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాంలో భాగంగా పి పి కిట్టును అందజేసిన మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ రాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ హాస్పిటల్ లో నల్ల శ్రీరాములు ను పరామర్శించిన ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి నల్ల శ్రీరాములు ను పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే మెడికల్ సలహాలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య సమయంలో మనోధైర్యం ఎంత ముఖ్యమని సూచించారు.



# విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం

ఘట్కేసర్ ఫిబ్రవరి 20 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాచకొండ కమిషనర్ ఆదేశానుసారం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వెహికల్ చెకింగ్ నిర్వహించిన ఎస్ హెచ్ ఓ పరశురాం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టూవీలర్ ఫోర్ వీలర్ వాహనదారులు అన్నివేళలా బండికి సంబంధించిన పేపర్లు తమ వెంట వేసుకొని తిరగాలని అలాగే టూవీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ కంపల్సరిగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నరసింహ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# పెండింగ్ లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తాం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం మాదాపూర్ డివిజన్ పరిధి ఆదిత్య నగర్ కాలనీవాసులు వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు.కొన్ని చోట్ల రోడ్లు,భూగర్భ డ్రైనేజీ పనులు చేయలని,వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందన్నారు.తాగునీరులో లో ప్రెషర్ తో ఇబ్బంది తలెత్తుందని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆదిత్య కాలనీ వాసులు కోరారు.దీంతో స్పందించిన ఎమ్మెల్యే గాంధీ అసంపూర్తి పనులు పూర్తి చేస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, వైస్ ప్రెసిడెంట్ లియాకత్, సెక్రెటరీ మొయిజ్, బాబు మియా, మహమ్మద్ అమీర్, మహమ్మద్ అష్రాఫ్, మహమ్మద్ ఫజల్, షేక్ అస్లాం మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అనాథలుగా మిగిలిన అంధులు ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

నాగారం, నమస్తే హైదరాబాద్ :(ఫిబ్రవరి 20 ) అంధత్వం వలన ఇద్దరు అక్క చెల్లెల్ల జీవితం పూర్తిగా అంధకారం అవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న వారి తీరును చూస్తే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. ఈ దీన గాథ గురించి తెలుసుకోవాలంటే సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలోకి వెళ్లాలి. నాతి రమేష్ -రాణి దంపతులు రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం, వీరికి సునిత,నవ్య అనే ఇద్దరు కూతుళ్లు, నరేష్ కుమారుడు ఉన్నారు. పుట్టుకతోనే సునీత, నవ్య లకు అందత్వం వారి జీవితానికి పెను శాపంగా మారింది. వాళ్ళిద్దరూ ప్రపంచాన్ని చూడలేని దౌర్భాగ్య స్థితి, తండ్రి రమేష్ ఇసుక లారీలకు ఇసుక ఎత్తే కూలి పనులు చేసే క్రమంలో నరాలు సత్తికిలబడిపోయి పక్షవాతం బారిన పడ్డాడు. తల్లి రాణి హైదరాబాదులో ఇరుగు పొరుగు ఇండ్లలో పాచి పనులు (కూలి పనులు)చేసుకుంటూ కుటుంబాన్ని నడిపేది.ఇటీవల కాలం కన్నెర్ర చేయడంతో రాణి కడుపులో క్యాన్సర్ కంతి (గడ్డ) ఏర్పడముతో ఆపరేషన్ అత్యవసరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. కుటుంబం గడవడమే అష్ట కష్టంగా ఉన్న తరుణంములో ఆపరేషన్ కి అయ్యే ఖర్చు తాను భరించలేనని దిగులుతో రాత్రింపగళ్ళు నిద్రపోకుండా పదేపదే ఆలోచించసాగేది. అనుకోకుండా ఒక రోజు రాత్రి విధి వక్రీకరించడం తో రాణి గుండెపోటుకు గురై




మృత్యువాత పడింది. కుటుంబం పెద్దదిక్కు రమేష్ పక్షవాతంకు గురై అచేతన స్థితిలో ఉండడం, అక్క చెల్లెలు అంధకారములో ఉండటముతో ఇప్పుడు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయింది.చివరికి తల్లికి దినకర్మలు చేయలేని స్థితిలో ఉన్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబానికి మనసున్న మహారాజులు పెద్దలు ఆర్థిక సహాయం చేసి అందురాల్లను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

ఫోన్ పే,గూగుల్ పే నంబర్: 6309882351

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ నెంబర్: 41122189684.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు స్పెషల్ ఆఫీసర్ గా కె.సత్యనారాయణ..



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ గా కె. సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించరు. కమిషనర్ త్రిలేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ శోభా శంకర్ కార్పొరేషన్ సిబ్బంది సత్యనారాయణ కు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు. సత్యనారాయణ జి హెచ్ ఎమ్ సి లో కౌన్సిల్ సెక్రటరీ గా విధులు నిర్వహిస్తూ అదనపు బాధ్యతలుగా పీర్జాదిగూడ స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వేకరించారు. . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్పొరేషన్ కు రెవిన్యూ పెంచే దిశగా ప్రయత్నం చేస్తానని, కార్పొరేషన్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. కమిషనర్ తో కలిసి అక్రమ నిర్మాణాలపై చర్యలు చెప్పడతామని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్ ను అరెస్ట్ చేసిన తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో , సైబరాబాద్ పోలీసులు




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : అంతరాష్ట్ర మహిళ డ్రగ్ పెడ్లర్ నుసైబరాబాద్ పోలీసులు తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో ( %ు+చీూది%),సహకారంతో సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూర్ కు చెందిన శతాబ్ది మన్నా ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద 6 లక్షల రూపాయల విలువ చేసే 60 గ్రాముల %వీణమీూ% డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ప్రధాన నిందితుడు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరారీ ఉన్నాడు. ఈ సందర్భంగా మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో మియాపూర్ పోలీసులు సోదాలు చేశారని, బెంగళూర్ నుండి వచ్చిన మహిళ శతాబ్ది మన్నా (24) వద్ద 60 గ్రాముల %వీణమీూ% డ్రగ్ స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.డ్రగ్ సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు ఆఫ్రికా కు చెందిన వారెన్ కొకరంగో పరారీలో ఉన్నాడని డీసీపీ తెలిపారు. బెంగుళూరు లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసింది శతాబ్ది మన్నా అని, అక్కడే ఆఫ్రికా కు చెందిన స్టూడెంట్ వారెన్ కొకరంగో తో పరిచయం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో శతాబ్ది మన్నా డ్రగ్స్ సరఫరా ఎంచుకుందని, బెంగుళూరు నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదారాబాద్ లో విక్రయిస్తుందని డీసీపీ వినీత్ తెలిపారు. %వీణమీూ% డ్రగ్ డెలివరీ చేసేందుకు మియాపూర్ వచ్చిందని, నిందితురాలి వద్ద 6 లక్షల రూపాయలు విలువ చేసే 60 గ్రాముల %వీణమీూ% డ్రగ్స్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

## సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తి ఇకనైనా నీవు బుద్ధి మార్చుకోవాలి

## కాంగ్రెస్ బీసీ నాయకులు స్ట్రాంగ్ వార్నింగ్




సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలానికి చెందిన ఒక అనామకుడైన పొడుగు హుస్సేన్ అనే వ్యక్తి కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై తీవ్ర ఆగ్రహంతో ధ్వజమెత్తారు. గురువారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ నాయకులు మాట్లాడుతూ, కోదాడ నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు ఉత్తమ్ దంపతులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఉత్తమ్ దంపతుల పై భవిష్యత్తులో మరోసారి సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాజిక కార్యకర్త పేరుతో జనాన్ని మోసం చేసింది ఎవరో ప్రజలకు తెలుసు అని వారు అన్నారు. కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు, సమచిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవ కాదా అని వారు అన్నారు. అన్ని కులాలను అన్ని మతాల వర్గాలను కలుపుకుంటూ అభివృద్ధి ఆశయంతో నియోజకవర్గంలో శాంతియుతంగా ప్రజల జీవిస్తుంటే కులాల పేరుతో విమర్శ చేస్తే జనమే సహించరని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కందుల కోటేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్, పారా సీతయ్య, సుందరి వెంకటేశ్వర్లు, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, దేగ కొండయ్య, సైదిబాబు , పెండెం వెంకటేశ్వర్లు, గుండెల సూర్యనారాయణ, తిప్పి శెట్టి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్, నాగిరెడ్డి, కోటయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్యం చేయటంలో కవుల పాత్ర కీలకం: వి.జగదీశ్వర్ గౌడ్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : సమాజ చైతన్యానికి కవులు, కళాకారుల పాత్ర కీలకమైన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు శేరిలింగంపల్లి రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమం,కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. సమాజాన్ని నిత్యం చైతన్యవంతం చేయడానికి కవులు, కళాకారుల రచనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో కవులు ,కళాకారుల పాత్ర గొప్పదని అన్నారు. ఒక అక్షరం లక్ష మెదళ్ల కదలికని ప్రజాకవి కాళోజీ మాటలు అందరికీ స్ఫూర్తి దాయకం అన్నారు. కదిలేది ,కదిలించేది కవిత్వమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న కవులు ,కళాకారులకు తమ వంతు సహాయ ,సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల భాగంగా కవిశ్రీ సత్తిబాబు రచించిన ప్రయాణం బాల్యం నుంచి ..అనే కవితా సంపుటిని జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం ఉపాధ్యక్షుడు జేవీ కుమార్ చేపూరి తొలిపలుకులతో సభ ప్రారంభం కాగా ప్రముఖ కవి,రచయిత వసీరా కవితా సంపుటిని సమీక్షించారు. శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ మోటూరి నారాయణరావు సమన్వయంతో




ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవీంద్ర బాబు అరవా నిర్వాహణలో కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో శేరిలింగంపల్లి కవులు పావనేశ్వరి,నిమ్మగడ్డ సుమ చంద్ర, కొలచనవిజయభారతి సిహెచ్ ఉషారాణి , రావినూతల జగదీశ్వరి,డాక్టర్ రమ్య స్వరూప్ , ముదుంబై మంజుల రాణి, మల్కని విజయలక్ష్మి,, చంద్ర ప్రకాష్ గుప్తా , విశ్వనాథ రెడ్డి , గూండ్ల నారాయణ మాచవోలు శ్రీధర్ రావు, భమిడిపాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ గోగు వెంకటేశ్వర్లు ఎం వి చంద్రశేఖర రావు, కవిశ్రీ సత్తిబాబు లు హాజరయ్యారు.. శేరిలింగంపల్లి రచయితల సంఘం కోశాధికారి భీమా శ్రీనివాస్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో. స్థానిక కాంగ్రెస్ నాయకులు యం.రఘునందన్ రెడ్డి, ఉరిటి వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# వరాల జల్లు కురిసేనా.?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం నారాయణపేట పర్యటన నేపథ్యంలో జిల్లా వాసులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. నారాయణపేట జిల్లాకు వరాల జల్లు కురిసేనా అని ఎదురు చూస్తున్నారు. జిల్లాలో ప్రవేశించిన కృష్ణానది చెంతనే ఉన్నా సాగునీరు లేక ఈ ప్రాంతం ఎడారిగా మారి వలసలకు నిలయంగా పేరొందింది. ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తో రూ.2,945 కోట్లతో పేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. కరువు ప్రాంతాలైన కొడంగల్, నారాయణపేట, మక్తల్ నియో జకవర్గాలకు సాగునీటిని అందించేందుకు గత ఏడాది 2024 ఫిబ్రవరి 21న సీఎం రేవంత్‌రెడ్డి పథకం పనులకు కొడంగల్‌లో శంకుస్థాపన చేశారు. నాటి బహిరంగ సభలో పథకాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు కూడా.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ఘట్కేసర్ ఫిబ్రవరి 20(నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం,పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం (21.02.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం1400 నుండి 1600 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పోచారం విలేజ్, డాక్టర్స్ కాలనీ, విజయ్ సాయి ఎంక్లేవ్, ఇన్ఫోసిస్ హాస్టల్, శరణ్య హిల్స్, శివాలయం టెంపుల్ ఏరియా, పోచారం విలేజ్, 2 బి హెచ్ కె నాగారం, ఏవి కన్స్ట్రక్షన్స్, అగపే ఆర్ఫనేజ్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

నమస్తే హైదరాబాద్ శుక్రవారం . ఫిబ్రవరి 21-2025

# సినిమా



## సిరివెన్నెల స్మృతిలో 'స్వప్నాల నావ' సాంగ్.

మనసంతా నువ్వే, నేనున్నాను వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకులు వి.ఎన్.ఆదిత్య లేటెస్ట్ ప్రాజెక్టుగా 'స్వప్నాల నావ' రూపొందింది. డల్లాస్‌కి చెందిన ప్రవాసాంధ్రుడు, ప్రముఖ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అయిన గోపీకృష్ణ కొటారు 'శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్మెంట్' అనే నిర్మాణ సంస్థను స్థాపించి తొలి ప్రయత్నంగా 'స్వప్నాల నావ' ని రూపొందించడం జరిగింది. నిర్మాత గోపికృష్ణ కుమార్తె శ్రీజ కొటారు ఈ పాటను ఆలపించడమే కాకుండా నర్తించడం కూడా విశేషంగా చెప్పుకోవాలి. ఇక ఈ 'స్వప్నాల నావ' థీమ్ విషయానికి వస్తే ఇది.. దివంగత స్టార్ లిరిసిస్ట్ అయిన సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా దర్శకుడు వి.ఎన్.ఆదిత్య దీనిని మలిచారు.ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్' బ్యానర్ పై ప్రముఖ సినీ నిర్మాత శ్రీమతి మీనాక్షి దీనికి సమర్పకులుగా వ్యవహరించారు. ప్రముఖ గాయకుడు,సంగీత దర్శకుడు పార్థసారథి నేమాని సంగీత దర్శకత్వంలో యశ్వంత్ ఈ పాటకి సాహిత్యం సమకూర్చారు. 'సిరివెన్నెల సీతారామశాస్త్రి' అంటే దర్శకులు వి.ఎన్.ఆదిత్యకి ఎంతో అభిమానం అని అందరికీ తెలిసిన సంగతే. ఆయన సూపర్ హిట్ సినిమా 'మనసంతా నువ్వే'లో కూడా సిరివెన్నెలతో గుర్తుండిపోయే ఓ పాత్రని చేయించారు. ఇప్పుడు 'స్వప్నాల నావ'తో సిరివెన్నెల గొప్పతనాన్ని, ఆయనపై ఉన్న అభిమానాన్ని గొప్పగా చాటి చెప్పారు ఆదిత్య. అందుకే ప్రేక్షకుల నుండి 'స్వప్నాల నావ'కి విశేషాదరణ లభిస్తుంది. తాజాగా యూట్యూబ్లో ఈ పాటకు 1 మిలియన్ వీక్షణలు నమోదయ్యాయి. దీంతో మేకర్స్ సంతోషం వ్యక్తం చేస్తూ వీక్షకులకి కృతజ్ఞతలు తెలిపారు.



## రోజూ ఖాళీ కడుపుతో వెల్లుల్లి తేనే తింటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?



వెల్లుల్లి, తేనె రెండూ సూపర్ ఫుడ్స్. ఈ రెండు పదార్థాలలో పోషకాలు నిండి ఉన్నాయి. ఇవి అనేక రకాల సమస్యల నుండి మిమ్మల్ని కాపాడుతాయి. వెల్లుల్లిలో విటమిన్లు ఎ, బి, సి, ఇ, కె, నియాసిన్, ఫోలేట్, సెలీనియం, పొటాషియం, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు ఉన్నాయి. తేనెలో విటమిన్ ఎ, బి, సి, నియాసిన్, కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా కనిపిస్తాయి. ఈ రెండింటినీ తీసుకోవడం ద్వారా మీరు అనేక తీవ్రమైన సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.రాత్రి నిద్రపోయే ముందు దీన్ని తింటే శరీరానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

వెల్లుల్లి, తేనెను ఎలా తీసుకోవాలి..? రాత్రి నిద్రపోయే ముందు కొద్దిసేపు పచ్చి వెల్లుల్లి రెబ్బ తీసుకోవాలి. ఈ వెల్లుల్లిని నలిపి మెత్తగా చేయాలి. ఇప్పుడు వెల్లుల్లిలో కొన్ని చుక్కల తేనె కలిపి నీటిలో వేసి తినండి. ఈ మిశ్రమం శరీరాన్ని బాగా బలపరుస్తుంది.పేగు ఆరోగ్యం

రాత్రి నిద్రపోయే ముందు వెల్లుల్లి, తేనె తీసుకోవడం పేగు ఆరోగ్యానికి మంచిది. ఈ మిశ్రమం జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది కడుపు సంబంధిత అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి, తేనె కలిపిన ఈ మిశ్రమం కడుపు నొప్పి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం, అసిడిటీ వంటి సమస్యలను నివారిస్తుంది.

ఆరోగ్యమైన చర్మంఈ మిశ్రమంలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది శరీరంలోని టాక్సిన్‌లను బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. ఈ మిశ్రమం అనేక చర్మ సంబంధిత సమస్యలను నివారిస్తుంది.

కొలెస్ట్రాల్‌జివెల్లుల్లి, తేనె మిశ్రమాన్ని తినడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.

శరీర వాపువెల్లుల్లి, తేనెను కలిపి తినడం వల్ల శరీర వాపు సమస్యను నివారించవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కనిపిస్తాయి. ఇది కీళ్ల నొప్పులు, వాపు సమస్యను తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తిరాత్రి నిద్రపోయే ముందు వెల్లుల్లి, తేనె మిశ్రమాన్ని తినడం ద్వారా మీరు అనేక కాలానుగుణ వ్యాధులు, అంటువ్యాధుల నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ఈ మిశ్రమంలో యాంటీబయాటిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు కనిపిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని బలపరిచి తరచుగా అనారోగ్యం పాలవడం తగ్గుతుంది.

ఎవరు తీసుకోకూడదు..?వెల్లుల్లి, తేనె మిశ్రమం శరీరానికి చాలా ప్రయోజనకరమైనది. కానీ కొంతమంది దీనిని తినకపోవడం చాలా మంచిది. మీరు రక్తాన్ని పలుచన చేసే మందులు తీసుకుంటుంటే లేదా రక్తం సంబంధిత ఏదైనా సమస్యతో బాధపడుతుంటే ఈ మిశ్రమాన్ని తీసుకోకండి. వెల్లుల్లి, తేనె తిన్న తర్వాత మీకు ఏదైనా అలెర్జీ వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

వెల్లుల్లి, తేనె మిశ్రమం బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. వండిన వెల్లుల్లి కంటే పచ్చి వెల్లుల్లిలో ఎక్కువ పోషకాలు ఉంటాయి. ఇది జీవక్రియను పెంచడానికి చాలా బాగా సహాయపడుతుంది. దీని ద్వారా శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వు కూడా తగ్గడం ప్రారంభమవుతుంది.

## యూత్‌కు పిచ్చెక్కిస్తున్న టీవీఎస్ బైక్..



గతేడాది గోవాలో జరిగిన మోటోసోల్ ఈవెంట్ లో టీవీఎస్ రోనిన్ బైక్ ను ఆవిష్కరించారు. ప్రస్తుతం అప్ డేట్ చేసిన వెర్షన్ మార్కెట్ లోకి విడుదలైంది. 2025 మోడల్ వెర్షన్ ను రెండు కొత్త రంగులు, భద్రతా ఫీచర్లతో అప్ గ్రేట్ చేశారు. అలాగే డ్యూయల్ చానల్ ఏబీఎస్ ఇప్పుడు మిడ్ స్పైక్ డీఎస్ వేరియంట్ నుంచి అందుబాటులోకి వచ్చింది. గతంలో టాప్ స్పెక్ టీడీ ట్రిమ్ లో మాత్రమే లభించేది. రోనిన్ బైక్ ధర రూ.1.35 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.1.68 లక్షల వరకూ ఉంటుంది. దీనిలోని స్పెషల్ ఎడిషన్ కూడా మన దేశంలో అందుబాటులో ఉంది. దాని ధరను రూ.1.72 లక్షలుగా నిర్ధారణ చేశారు. ఈ బైక్ లో 225.9 సీసీ సింగిల్ సిలిండర్, ఆయిల్ కూల్డ్ ఇంజిన్ పాత బైక్ మాదిరిగానే ఉన్నాయి. ఇంజిన్ నుంచి 20.1 హెచ్పీ, 19.93 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. స్లిప్, అసిస్ట్ క్లచ్ తో 5 స్పీడ్ గేర్ బ్యాక్స్ ను జత చేశారు.గత మోడల్ లోని టాప్ వేరియంట్ లో డ్యూయల్ చానల్ యాంటీ లాక్ బ్రేకింగ్ సిస్టమ్ ఉండేది. ఇప్పుడు కొత్త వెర్షన్ లో దాన్ని తీసుకువచ్చారు. సీటు తో పాటు అనేక వాటిని రీడిజైన్ చేశారు. హెచ్ లైట్ చుట్టూ కొన్ని మార్పులు తీసుకువచ్చారు. ఇక ఇంజిన్ పనితీరు చాలా మెరుగ్గా ఉంటుంది లీటర్ పెట్రోలుకు దాదాపు 42 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తుంది. రైడర్లకు అవసరమయ్యే అనేక ఆధునిక ఫీచర్లను కొత్త బైక్ లో ఏర్పాటు చేశారు. బ్లూటూత్ కనెక్టివిటీ ఉన్న డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్ ఆకట్టుకుంటోంది. దీని వల్ల రైడింగ్ చాలా సులభంగా ఉంటుంది. అలాగే సీటు కూడా చాలా కంఫర్టుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. తక్కువ వేగంతో వెళుతున్నప్పుడు ఇంజిన్ ఆగిపోకుండా ఉండటానికి గ్లైడ్ త్రూ ట్రాఫిక్ ఫంక్షన్ ఉంది. ఏబీఎస్ సిస్టమ్ తో పాటు అడ్జస్ట్ బుల్ క్లచ్, బ్రేక్ లివర్లు, సైడ్ స్టాండ్ కట్ ఆఫ్ సెన్సార్, ఎల్ఈడీ హెడ్ ల్యాంపులు, టెయిల్ ల్యాంపులు, టర్న ఇండికేటర్లను ఏర్పాటు చేశారు. సైలెంట్ స్టార్టర్ ఆప్షన్ దీనికి అదనపు ఆకర్షణగా ఉంటుంది. గతుకుల రోడ్డుపై సుఖంగా, సులభంగా ప్రయాణించేందుకు వీలుగా ముందు యూఎస్డీ ఫోర్కులు, వెనుక మోనోషాక్ సస్పెన్షన్ సిస్టమ్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా యువతకు ఆకట్టుకునేలా కొత్త రోనిన్ ను తీర్చిదిద్దారు. ఈ బైక్ కస్టమర్లకు బాగా ఆకట్టుకుంటుందని, మార్కెట్ లో మిగిలిన బైక్ లకు గట్టి పోటీ ఇస్తుందని కంపెనీ భావిస్తోంది.

## తొలి మ్యాచ్‌లో భారత్ విజయం..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీం ఇండియా తన ప్రయాణాన్ని విజయంతో ప్రారంభించింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో, టీం ఇండియా తొలి మ్యాచ్‌లోనే బంగ్లాదేశ్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించి ఖాతా తెరిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలోని క్లిష్టమైన పిచ్‌పై 229 పరుగుల లక్ష్యాన్ని చేరుకోవడంలో టీమ్ ఇండియా చాలా కష్టపడింది. ఒకానొక సమయంలో భారత్ ఓడిపోయేలా అనిపించింది. కానీ, శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన సెంచరీతో మ్యాచ్‌ను విజయంవైపు నడిపించాడు. టీమ్ ఇండియాకు విజయం అందించేంత వరకు క్రీజులోనే ఉండిపోయాడు. గిల్ కంటే ముందు స్టార్ పేసర్ మహ్మద్ షమీ 5 వికెట్లు తీసి బంగ్లాదేశ్ ఆశలను దెబ్బతీసి టీం ఇండియా విజయానికి పునాది వేశాడు.టాస్ గెలిచిన తర్వాత ముందుగా బ్యాటింగ్ చేయాలనే నిర్ణయం కూడా బంగ్లాదేశ్‌కు మంచిది కాదు. జట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ శాంటో తీసుకున్న ఈ నిర్ణయం వెనుక కారణం ఏమిటంటే, సాయంత్రం దుబాయ్ స్టేడియంలో మంచు ఉండదు. దాని కారణంగా బంగ్లా స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారని భావించాడు. అందుకోసం భారీ స్కోరు సాధించాల్సి అనుకున్నాడు. కానీ మొదటి, రెండవ ఓవర్లలో వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత, ఈ నిర్ణయం తప్పు అని నిరూపితమైంది. 9వ ఓవర్ నాటికి, జట్టు కేవలం 35 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. అందులో షమీ 2 వికెట్లు పడగొట్టాడు. 9వ ఓవర్లో అక్షర్ పటేల్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టాడు. కానీ, రోహిత్ శర్మ జాకీర్ అలీ క్యాచ్‌ను జారవిడిచి అక్షర్ హ్యాట్రిక్ తీయకుండా అడ్డుకున్నాడు. ఈ క్యాచ్ వదిలేయడం వల్ల టీం ఇండియా తీవ్ర పరిణామాలు అనుభవించాల్సి వచ్చింది. జకీర్ అలీ, తౌహీద్ హృదయ్ ఆరో వికెట్‌కు 154 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును తిరిగి జట్టులోకి తీసుకువచ్చారు. ఈ సమయంలో, హార్దిక్ పాండ్యా కూడా క్యాచ్‌ను వదిలివేసి తౌహీద్‌కు ఉపశమనం కలిగించాడు. ఆ సమయంలో అతను కేవలం 23 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు దీనిని సద్వినియోగం చేసుకున్నారు. ఈ అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును పోటీపడే స్థితికి తీసుకువచ్చారు. జకీర్‌ను అవుట్ చేయడం ద్వారా, షమీ వన్డేల్లో తన 200 వికెట్లను పూర్తి చేసుకున్నాడు. ఇంతలో, తౌహీద్ వన్డే క్రికెట్‌లో తన తొలి సెంచరీని పూర్తి చేయడం ద్వారా చిరస్మరణీయంగా మార్చుకున్నాడు. అయితే, షమీ చివరి బ్యాట్స్‌మెన్‌ను ఎక్కువసేపు ఉండనివ్వలేదు. 5 వికెట్లు పడగొట్టి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను 228 పరుగుల వద్ద ముగించాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..